# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 27, నవంబర్ 2025




# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలి

*** అదనపు కలెక్టర్ శ్యామలాదేవి**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పెన్ గంగా భవన్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అధికారులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మార్గదర్శకం. ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు, కర్తవ్యాలు తెలుసుకుని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఉద్యోగి పారదర్శకత, నిబద్ధత, నైపుణ్యం వంటి రాజ్యాంగ విలువలను పాటిస్తేనే మంచి పాలన సాధ్యమవు తుందని అదనపు కలెక్టర్ అన్నారు. రాజ్యాంగం కాపాడే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయ న్నారు. అనంతరం ఆమె అధికారులు, సిబ్బందితో కలిసి రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిలుపుదలకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...!



**మంచిర్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

మంచిర్యాల పట్టణం నుంచి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణం నుంచి శ్రీనివాస గార్డెన్ వరకు సింగిల్ రోడ్డు ఉండడం వలన శ్రీనివాస గార్డెన్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో కొందరు మరణించగా, కొందరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. మందమర్రి నుంచి మంచిర్యాలకు వచ్చే రహదారి శ్రీనివాస గార్డెన్ వరకు నాలుగు వరుసల రహదారిని నిర్మించారు. అయితే వాహనదారులు మంచిర్యాల వరకు ఇదే నాలుగవసర రహదారి ఉందనుకొని వస్తూ ఉండడం శ్రీనివాస గార్డెన్ వరకు వచ్చేసరికి సింగల్ రోడ్డు ఉండడంతో ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులకు తెలియక పోవడంతో వాహనదారులు వేగ నియంత్రణ కోసం బ్రేకులు వేయడంతో అదుపుతప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలో ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు, సైన్ బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలకు గురవుతూ ఎంతో మంది మరణిస్తున్నప్పటికీ మిగతా 2లో..








# చెత్తచెదారం తొలగింపు




**తాండూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని కార్మిక క్షేత్రమైన మాదారం టౌన్ షిప్ లోని పలు ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తచెదారని బుధవారం సింగరేణి పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ఖగపడకేసిన పారిశుద్ధంగ ఎక్కడి చెత్తచెదారం అక్కడే అనే శీర్షికన ఇటీవల వార్త దినపత్రిక జిల్లా టాబ్లాయిడ్ లో వార్త కథనం ప్రచురితమైంది. ఎట్టకేలకు వార్త కథానానికి మాదారం సింగరేణి సివిల్ అధికారులు స్పందించారు. సింగరేణి పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చెత్తచెదారని తొలగించి ట్రాక్టర్ లో డంపింగ్ యార్డ్ తరలించారు. చెత్తాచెదరని తొలగించిన సింగరేణి అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారువార్త కథానానికి స్పందన...తాండూర్, నవంబర్ 26, ప్రభాతవార్త : మండలంలోని కార్మిక క్షేత్రమైన మాదారం టౌన్ షిప్ లోని పలు ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తచెదారని బుధవారం సింగరేణి పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ఖగపడకేసిన పారిశుద్ధంగ ఎక్కడి చెత్తచెదారం అక్కడే అనే శీర్షికన ఇటీవల వార్త దినపత్రిక జిల్లా టాబ్లాయిడ్ లో వార్త కథనం ప్రచురితమైంది. ఎట్టకేలకు వార్త కథానానికి మాదారం సింగరేణి సివిల్ అధికారులు స్పందించారు. సింగరేణి పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చెత్తచెదారని తొలగించి ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డ్ తరలించారు. చెత్తాచెదరని తొలగించిన సింగరేణి అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియ

# సజావుగా నిర్వహించాలి

*** మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**




**నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్‌లతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ మిగతా 2లో..

# గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**★ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**



**నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**

2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి అదనపు డిజిపి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టిఈ పోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని, పోర్టల్‌లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా మిగతా 2లో..



## ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...!

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత శాఖ అధికారులకలో చలనం లేకపోవడం తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటు మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు, బార్డర్‌లో ఉన్న చెన్నూరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న ఈ ప్రమాదాలకు బాధ్యులు ఎవరని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా మేల్కొని ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నుంచి ప్రజలను వాహనదారులను రక్షించాలని లేనట్లయితే సంబంధిత శాఖ అధికారులు ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



ఎన్నికైన వారితో పిడీఎస్‌యు నాయకులు

## గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జియో కోఆర్డినేటర్స్, మ్యాప్ వివరాలు టిఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయిన వెలుతురు, ర్యాంపు, త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు, సామాగ్రి ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాలు మండల కేంద్రాలలోని ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, వీడియో సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను కౌంటింగ్ కు 3 రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదనపు డిజిపి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగదు సీజ్ చేసే సమయంలో అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలలోని 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలలోని 114 సర్పంచ్, 996 వార్డు సభ్యుల స్థానాలకు, 3వ విడతలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలోని 102 సర్పంచ్, 868 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసి, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్ ఫీజులు వెంటనే విడుదల చేయాలి

### - పిడీఎస్‌యు ప్రధాన కార్యదర్శి తిరుపతి

కెరమెరి, నవంబర్ 26, ప్రభాతవార్త :

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఫీజులు వెంటనే విడుదల చేయాలని పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు కెరమెరి మండల నూతన కమిటీ అధ్యక్షులుగా జాదవ్ దీపక్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల సంజన ఉపాధ్యక్షులుగా నాంపల్లి రాందాస్ సహాయ కార్యదర్శిగా జగదీష్ కోశాధికారిగా కొట్టంగా వెన్నెల లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అనుసరించిన టిఆర్ఎస్ విధానాలనే అనుసరిస్తుంది. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించమంటే కమిటీల పేరుతోటి కాలయాపన చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్నా భోజన పథకాన్ని అమలు చేస్తా అని చెప్పి ఇంతవరకు చేయనటువంటి పరిస్థితి నెలకొంది అన్నారు . ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడను వెంటనే మంజూరు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యుఅ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడను వెంటనే మంజూరు చేయాలని కోరారు

## భక్తి శ్రద్దలతో సుబ్రమణ్యస్వామి షష్టి వేడుకలు

ఆసిఫాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :

సుబ్రమణ్యస్వామి షష్టి వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ హరిహర అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కోవలక్ష్మి ్మ మొదటిసారి మాల ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షష్టి వేడుకల్లో భాగంగా ఆలయ అర్చకులు నాగేశ్వర్ శర్మ స్వామివారికి పుణ్యాహావచనం, గణపతి పూజ, అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పాన్ని నిర్వహించారు. అనంతరం స్వాములకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వాములు దూడల అశోక్, రాజబాబు, ఆశిష్, శ్రీధర్, కేదారి, మోహన్ గౌడ్, శ్రీపతి, మహేష్, రాంరాజ్, ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, స్వాములు




## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

ఆదిలాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికలను పూర్తిగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని సూచించారు. బుధవారం హైదరాబాద్ నుండి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుండి పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని 166 గ్రామపంచాయతీలకు సంబంధించిన మొదటి విడత నామినేషన్లు రేపటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో మొత్తం 1408 పోలింగ్ కేంద్రాలు గుర్తించామని చెప్పారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కఠినంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ సామాగ్రి ఇప్పటికే సంబంధిత మండల కేంద్రాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఆర్డీఓ స్రవంతి, డీఎల్పీవో ఫణిందర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త :

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 బాక్సింగ్ సెలక్షన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు కొమరం భీం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ, మధురై శేఖర్ మాస్టర్ తెలిపారు. 28-30 కేజిల విభాగంలో షేక్ అబ్దుల్ అజాం ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్, 30-32 కేజిలో విక్రం తేజ ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్, 32-34 కేజిలో వివేక్ విశ్వశాంతి హై స్కూల్, 34-36 కేజిలో ప్రేమ్ రక్షిత్ జడ్పీహెచ్‌ఎస్ పెట్రోల్ పంప్ కాగజ్‌నగర్, 36-38 కేజిలో అశ్విత్ తేజ జడ్పీహెచ్‌ఎస్ పెట్రోల్ పంప్ కాగజ్‌నగర్, 38-40 కేజిలో సిద్దు జడ్పీహెచ్‌ఎస్ పెట్రోల్ పంప్ కాగజ్‌నగర్, 40-42 కేజిలో చక్రపాణి జడ్పీహెచ్‌ఎస్ పెట్రోల్ పంప్ కాగజ్‌నగర్, 46-48 కిలోల విభాగంలో వినయ్ జడ్పీహెచ్‌ఎస్ పెట్రోల్ పంప్ కాగజ్‌నగర్ విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేమర్ల మధు, వైస్ ప్రెసిడెంట్ జయేందర్, కోశాధికారి రమాకాంత్ యాదవ్, సీనియర్ బాక్సర్లు సాయి, శివ, వంశీ, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వెంకటేష్, చైర్మన్ శివకుమార్‌నాయర్, తదితరులు పాల్గొన్నారు.



జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్

## 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో సత్తా చాటాలి

### శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త

గత ఏడాది వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో శ్రీరాంపూర్ ఏరియా 19 బహుమతులు సాధించడం గర్వకారణమని, 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో మరోసారి సత్తా చాటి పెద్ద సంఖ్యలో బహుమతులు సాధించాలని శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ఈ ఏడాది వార్షిక రక్షణ పక్షోత్సవాలు డిసెంబర్ నెలలో జరగనున్న నేపథ్యంలో జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని గనులు, కార్యాలయాలు, విభాగాల అధిపతులు, అధికారులతో జీఎం సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీఎం మాట్లాడుతూ, డిసెంబర్ 8 నుంచి 19 వరకు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో సేఫ్టీ ఫోర్ట్‌నైట్ జరగనున్నట్లు తెలిపారు. రక్షణ విషయంలో సంబంధిత అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి, ముందస్తు ప్రణాళికలతో లోటుపాట్లు గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏఎస్ఓ విజయ్ కుమార్, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎంలు ఆనంద్, రాజన్న, అనిల్ కుమార్, రవీందర్, ఎస్సార్పీ ఓసీ పిఓ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఐకె ఓసీ పిఓ ఏ.వి. రెడ్డి, ఏజెంట్లు కుర్మ రాజేందర్, శ్రీధర్, టింబర్ యార్డ్ ఇంచార్జ్ రాజేశ్వర్ రావు, సీహెచ్‌పి ఎస్.ఈ చంద్రలింగం, ఎస్సార్పీ ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, అన్ని గనుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కె 7 గని మేనేజర్ జె. తిరుపతి

## ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలి

### - ఆర్.కె 7 గని మేనేజర్ జె. తిరుపతి

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త

ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేత ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరై, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆర్.కె 7 గని మేనేజర్ జె. తిరుపతి అన్నారు. బుధవారం గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో 190 పైచిలుకు మస్టర్లు చేసిన 39 ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కె 7 గని మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఉత్పత్తి, రక్షణను రెండు కళ్ళు లాగా భావించాలని, గైర్హాజరు ఉద్యోగులు తమ హాజరు శాతం మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, గని రక్షణ అధికారి సంతోష్ రావు, పిట్ ఇంజనీర్ ప్రవీణ్, అండర్ మేనేజర్లు రవీందర్, రాము ,రాజు, పిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య, సంక్షేమ అధికారి సంతన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# అభివృద్ధి చెందాలంటే నూతనంగా ఆలోచించాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త

ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్‌ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులు, పాఠశాల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ రంగం రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందని, విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం అంతా ఆధునిక సాంకేతికతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్‌లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని,



నిరుత్సాహపడకుండా ఏకాగ్రతతో అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథ్

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత్ దేశం

### - రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మంచిర్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త

దేశ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మిగతా దేశాల రాజ్యాంగాల కంటే భారత దేశ రాజ్యాంగం చాలా గొప్పది అన్నారు. భారతదేశ రాజ్యాంగానికి మహోన్నతమైన ప్రాముఖ్యత ఉందని కుల మతాలకు అతీతంగా పేద, బడుగు బలహీన వర్గాలు అన్నిటికి సమాన హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో అగ్రగామి దేశంగా ఎదగడమే లక్ష్యంగా ఉండాలన్నారు. దేశ ప్రజలు రాజ్యాంగానికి ఉన్న ప్రాముఖ్యతను విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో దేశాన్ని 2047 సంవత్సరానికల్లా ప్రపంచంలోనే నంబర్ వన్ గా నిలిచేలా ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, పట్టి వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణ మూర్తి, పానుగంటి మధు, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, మిట్టపల్లి జయరామ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సామాజిక వారోత్సవాలు

మంచిర్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త




మంచిర్యాల లక్ష్మీనగర్‌లోని బుధవారం శ్రీ చైతన్య పాఠశాలలో సామాజిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సామాజిక వారోత్సవాలలో భాగంగా ప్రాథమిక తరగతి విద్యార్థులు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇద్దరేసి చిన్నారులు కలిపి ఒక జంటగా మన దేశంలో ఉన్నా అన్నీ రాష్ట్రాల వస్త్రధారణని ప్రదర్శించి భారత దేశ ఐక్యత మరియు గొప్పతనాన్నిచాటారు. మంచిర్యాల ప్రజలకు రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అయూబ్ సందేశం ఇస్తూ, గణితం మరియు సైన్స్ మాత్రమే కాకుండా విద్యార్థుల మనస్సును సామాజిక సేవల వైపు మళ్లించడానికి సోషల్ సబ్జెక్టు కూడా చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎమ్ అరవింద్ రెడ్డి, ప్రాథమిక సమన్వయకర్త జయశ్రీ, ఇంచార్జ్ అనగమాత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణం

### - మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం ప్రజల జీవనానికి మార్గదర్శకమని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు అయిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే రాజ్యాంగం ముందు మాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఓసీ ఫేస్-2పై కీలక సమీక్ష

రామకృష్ణాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ఫేస్-2 ప్రాజెక్ట్‌పై డిసెంబర్ 3న జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నేపథ్యంలో మందమర్రి ఏరియా ఆర్‌కెపి ఓసి పిఓ కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో సమీక్ష సమావేశం జరిగింది. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సమావేశానికి అధ్యక్షత వహించారు. వివరాల్లోకి వెళ్తే.. ఓసీ ఫేస్-2 ప్రాజెక్ట్ రామకృష్ణాపూర్ ప్రాంత అభివృద్ధికి కీలకమని జీఎం తెలిపారు. ప్రాజెక్ట్ జీవనకాలం 18 సంవత్సరాల పాటు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్థానికులకు కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదికల్లా బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజలు పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని తమ అభిప్రాయాలు ధైర్యంగా తెలియజేయాలని రాధాకృష్ణ కోరారు. సమావేశంలో ఎస్ఓటు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం సీహెచ్. అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, సెక్యూరిటీ అధికారి రవికుమార్, ఆర్‌కెపిఓసి మేనేజర్ పంకాజ్ సింగ్ పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం

### - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ పట్టణం, నవంబర్ 26, ప్రభాతవార్త

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిపాలన తీసుకున్న ఏర్పాట్లు, అనుసరించాల్సిన చర్యలపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయతీ ఎన్నికలను ప్రశాంతం, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 3 దశలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, భద్రతా చర్యలు, పోలింగ్ సామగ్రి పంపిణీ వంటి ప్రతీ అంశాన్ని మండల వారీగా సమీక్షిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సూచనలు అందించినట్లు వెల్లడించిన కలెక్టర్, ఎన్నికల సంబంధిత ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖతో సమన్వయం పెంచి తగిన భద్రతా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించడంలో ఎలాంటి రాజీ ఉండదని, ఉల్లంఘనలు గమనించిన వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశం లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఎఎస్పీ అవినాష్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక ఇంటర్వ్యూలు

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న వివిధ వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక కోసం బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వోటు ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ముఖాముఖలలో శ్రీరాంపూర్ ఏరియా పరిసర ప్రాంతాల మహిళలు 29 మంది హాజరయ్యారని, అందులో నుండి అనుభవం, నైపుణ్యం, అర్హతల ఆధారంగా శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏజీఎం (ఫైనాన్స్) పి. సుమలత, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎస్. సురేందర్, ఫైనాన్స్ అధికారి పద్మ, ఐఈడి అధికారి సంగీత పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ దండేపల్లి, లక్షెట్టిపేట మండల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం

లక్షెట్టిపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

లక్షెట్టిపేట మండలంలోని ఎస్‌పిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద దండేపల్లి, లక్షెట్టిపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ... రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని, ఎన్నికల్లో వ్యూహాలను దిశా నిర్దేశం చేసి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యింది అని, ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, బిఆర్‌ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.



# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### - సబ్ కలెక్టర్ మనోజ్

బెల్లంపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బలంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని




తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని 2 వేల 671 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 31 లక్షల 12 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రజల ప్రవర్తనలో ప్రతిబింబించాలి

### - కమిషనర్

మందమర్రి, నవంబర్ 26, ప్రభాతవార్త



మందమర్రి పురపాలక సంఘ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు రాజ్యాంగ శిల్పి డా. బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అంబేద్కర్ సేవలే భారత రాజ్యాంగానికి పునాది కార్యక్రమంలో మాట్లాడిన కమిషనర్ రాజలింగు, డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనలో చూపిన వివేకం, దూరదృష్టి, సామాజిక న్యాయం కోసం చేసిన నిరంతర కృషిని ఈ సందర్భంగా స్మరించారు. ప్రపంచంలోని అత్యంత సమగ్ర, ప్రజాస్వామ్య రాజ్యాంగంగా భారత్ నిలదొక్కుకోవడానికి అంబేద్కర్ చేసిన సేవలు అప్రతిహతమన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం వంటి మూల సూత్రాలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కేవలం పుస్తకాల్లో ఉండే పత్రం కాదు, అది ప్రజల ప్రవర్తనలో ప్రతిబింబించాలి అని కమిషనర్ అన్నారు. తదుపరి సిబ్బంది అందరూ రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించే రాజ్యాంగ ప్రతిజ్ఞను చదివి పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణ ప్రసాద్ రెవెన్యూ ఆఫీసర్, టి. రాజేశ్వరి - మేనేజర్, ఏ. రాణి - సీనియర్ అసిస్టెంట్ ఈ. వసంత్ - జూనియర్ అసిస్టెంట్, ఏ. రఘురామ్ - ఇంచార్జ్ టి.ఎం.సి. అలాగే పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాండూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఐబిలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ నాయకులు ఎలుక రాంచందర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రూ.10 వేల నగదును అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సిరంగి శంకర్, శేషగిరి, వెంకటేష్, అర్షద్ ఖాన్, మోసిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు రవాణా చేయాలి

### - శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



నిర్దేశిత ఉత్పత్తి లక్ష్య సాధనలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్.కె 5 గనిలో సూపర్‌వైజర్లు, ఈ అండ్ ఎం సూపర్‌వైజర్లు, మైనింగ్ స్టాఫ్‌తో ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీఎం మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో విధులు నిర్వర్తించినప్పుడే గనుల జీవిత కాలం పెరిగి సంస్థ మనుగడ సాధ్యమవుతుందని, ఉద్యోగులు, అధికారులు ఆ దిశగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని, మిగిలి ఉన్న నాలుగు నెలల కాలంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్.కె 5 గనికి నిర్దేశించిన 2.7 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని, ముందస్తు ప్రణాళికలతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి శ్రీరాంపూర్ ఏరియాకు మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ఉద్యోగుల గైర్హాజరు ఉత్పత్తి సాధన పై ప్రభావం చూపుతుందని, యువ ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యే విధంగా అవగాహన కల్పించి, హాజరు శాతం పెంపు ద్వారా సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బొగ్గులో తుంటలు, ఐరన్, షేల్ వేరు చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు రవాణా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఐఈడి) పి. రాజన్న, ఆర్.కె 5,6 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గని ఇంచార్జ్ మేనేజర్ శివయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అందరు పాటించాలి

జైపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో బుధవారం జైపూర్ మండలం, ఇందారం గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నూర్, మంచిర్యాల, గోదావరిఖని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను మండల, పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, ఇందారం గ్రామపంచాయతీ సెక్రటరీ సుమన్‌లు తొలగించారు. బాపు రావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌లో భాగంగా ఫ్లెక్సీలను తొలగిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన, ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

# ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత

## - మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్



**లక్షెట్టిపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా లక్షెట్టిపేట పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ ఆధ్వర్యంలో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి విధులు, చేయవలసిన పని, చేయకూడని పనులు , ప్రవర్తన నియమావళి పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా మంచిర్యాల డీసీపీ ముఖ్య అతిథిలు గ హాజరై రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షపాతంగా, చట్టబద్ధంగా జరగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని డిసీపీ గారు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఎన్నికల వ్యవహారంపై సమగ్ర అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది చేయాల్సిన ముఖ్య విధులు....ఎన్నికల కాలంలో ఎన్నికలనియమనిబంధనలను కచ్చితంగా పాటించడం, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు, సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంపు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువులపై 247 జాగ్రత్త, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలుఏర్పాటు, మహిళా, వృద్ధుల, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి, ఫ్లాగ్ మార్చ్‌లు, ప్రత్యేక తనిఖీ లు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించడం, ప్రజలను, ఓటర్లు ను ప్రలోబాలకు గురిచేసే మద్యం, డబ్బు పంపిణీ, బహుమతుల పంపిణి, చీరలు, వస్తువులు పంపిణి, బెదిరింపులు, దాడులు, గొడవలకు తదితరుల చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే అరికట్టడం, అన్ని ప్రభుత్వం శాఖ ల సమన్వయంగా పని చేయడం, అభ్యర్థులు, ప్రతినిధులు, ఫిర్యాదు దారులతో నిష్పాక్షికంగా వ్యవహరించడం, సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి శాంతిభద్రతల భంగం కలగకుండా, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

**పోలీస్ అధికారులు సిబ్బంది చేయకూడని పనులు**

ఏ అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు కనిపించే విధంగా ప్రవర్తించడం, పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా వాగ్దానాలు, హెచ్చరికలు, సూచనలు చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాక్షికత ఉన్నట్లు ప్రవర్తించడం, అభ్యర్థులు లేదా ఏజెంట్లకు వ్యక్తిగత సహాయం లేదా ప్రత్యేక అవకాశం కల్పించడం, ఓటర్లను భయపెట్టడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం, ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేయడం, విధులకుహాజరుకాకపోవడం, ఆలస్యంగా రావడం, లోపభూయిష్టంగా పని చేయడం, విధుల్లో ఉన్న సమయంలో రాజకీయ చర్చలు, వ్యాఖ్యలు, సూచనలు చేయడం వంటి పనులు చేయకూడదు అని తెలిపారు.

**ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలీస్ సిబ్బంది తెలుసుకోవాల్సిన విషయాలు**

చట్టాన్ని అమలు చేసే సంస్థగా పోలీసులు పూర్తిగా నిష్పాక్షికంగా వ్యవహరించాలి. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలు, మైకింగ్, ఫ్లెక్సీలు, సభలు, అన్ని కార్యక్రమాలు చట్ట పరిధిలో ఉండాలి. ప్రజా మార్గాల్లో ర్యాలీలకు ట్రాఫిక్ నియంత్ర ణఅదే సమయంలో ప్రత్యర్థులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలి. ఆయుధాలు, లైసెన్స్ ఉన్న గన్‌ల కస్టడీకి సంబంధించి నిర్ణీత మార్గదర్శకాలను కఠినంగా పాటించాలి. మద్యం దుకాణాల సమయాల నియంత్రణ, డ్రైడేస్ అమలులో కఠిన పర్యవేక్షణ, పోలింగ్ మరియు కౌంటింగ్ సెంటర్ల వద్ద అనుమతి లేని వ్యక్తులు, వాహనాల ప్రవేశం నిషేధం. ఎగ్జిట్ పోల్, ఓటింగ్ ట్రెండ్‌లపై ఏ రకమైన పబ్లిక్ వ్యాఖ్యలు పోలీస్ సిబ్బంది చేయరాదు. ఎన్నికల ప్రక్రియలో ఏ వర్గానికీ ప్రాధాన్యం ఇవ్వకూడదు చట్టం అందరికీ సమానమే అని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, లక్షట్టిపేట్ సిఐ రమణమూర్తి, మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఐఎన్టియుసి నాయకులు

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### - ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్

**తాండూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డి కి ఐఎన్టీయూసీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల నిర్ణయాన్ని బిజెపి సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజులలో కార్మిక వర్గం, ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ మాధవ కృష్ణ,నాయకులు భాస్కరాచారి, కొంక భీమేష్, ఆడే శ్రీనివాస్, రామచందర్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు

## మానవత్వమే మహాధర్మం రెహమాన్ ఫౌండేషన్ నుంచి ఆదర్శ సేవ

**లింగాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

లింగాపూర్ మండలానికి చెందిన రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ జిలాని. ఉట్నూర్ మండలంలోని బోయవాడలో మానవత్వం ప్రతిఫలించిన సేవా కార్యక్రమం పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది. బోయవాడకు చెందిన పాకాల రాజేష్ తండ్రి పాకాల రాంరెడ్డి గారికి ఆర్థిక ఇబ్బందుల సమయంలో రెహమాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ షేక్ అబ్దుల్ రెహమాన్ రూ. 10,000 నగదు సహాయం అందజేసి తన సేవాస్ఫూర్తిని చాటుకున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే తపనతో సేవామార్గంలో అడుగులు వేస్తున్న రెహమాన్ గారి ఈ కార్యక్రమానికి కె. శ్రీనివాస్, రఘుపతి రెడ్డి, షేక్. సాబీర్, శంకార్. తదితరులు తోడ్పాటు అందించగా, జిల్లా పరిషత్ హైస్కూల్ పదవ తరగతి 2003-2004 బ్యాచ్ మిత్రుల సహకారం విశేషంగా నిలిచింది. అవసర సమయంలో చేయి అందించడం ద్వారా మానవత్వమే మతం, సేవే నిజమైన సంపదని మరోసారి నిరూపించిన ఈ కార్యక్రమం గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

## లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి

### - 320జి గవర్నర్ సింహరాజు కోదండరాం

**తాండూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని 320జి గవర్నర్ సింహరాజు కోదండరాం అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ను బుధవారం ఆయన సందర్శించి క్లబ్ ప్రతినిధులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ ఎల్.సి.ఎఫ్. లీడర్ దీపక్ బట్టాచార్య 100 దోమతెరలను పేదవారికి పంపిణీ చేయాలని క్లబ్ ప్రతినిధులకు అందజేశారు. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రెక్కల నారాయణరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని 50 మందికి ఉచితంగా డయాబెటిక్ (మధుమేహం) బిపి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గవర్నర్ సింహారాజు కోదండరాం, రెక్కల నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ ట్రెజరర్ గాలేపెల్లి వెంకటి, మైక్రో క్యాబినెట్ మెంబర్ డిజీ అఫీషియల్ విజీంట్ మెంబర్ లక్ష్ముుుుు ్మయ్య, కోఆర్డినేటర్ రమేష్, లియో కోఆర్డినేటర్ నారాయణరావు, రీజినల్ చైర్మన్ దేవులపల్లి రాజయ్య, జోన్ చైర్మన్ బొమ్మ బాపురెడ్డి, క్యాబినెట్ మెంబర్ రౌతు వెంకటేశం, తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవరకొండ రాజయ్య, సెక్రటరీ బాల ప్రసాద్ మారు, ట్రెజరర్ కేశెట్టి సంతోష్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ సిరంగి శంకర్, ఉపాధ్యక్షులు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, మద్దికుంట రాంచందర్, సాంబమూర్తి, ఎలుక రాం చందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



క్లబ్ ప్రతినిధులకు దోమతెరలు అందజేస్తున్న గవర్నర్ కోదండరాం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

భారతదేశ పౌరులు తమ హక్కులతో ప్రశాంతంగా జీవించడానికి భారత రాజ్యాంగం మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు, జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు, ప్రాథమిక హక్కులు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ఎంతో ఆవశ్యకమని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో వ్యవస్థను నిర్వహించడంలో మన దేశ రాజ్యాంగం అత్యంత కీలకమైనదని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని తెలిపారు. అనంతరం అందరిచే భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాపస్ యాప్ పై రైతులకు అవగహన

**పెంచికల్ పేట్, నవంబర్ 26, ప్రభాతవార్త :**



పత్తి అమ్మకాలపై రైతులకు ఉన్న సందేహాలు, సమస్యలను పరిష్కరించుకునేందుకు తప్పనిసరిగా సమీపంలోని రైతు వేదికలను వినియోగించుకోవాలని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. పెంచికల్ పేట్ రైతు వేదికలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పత్తి కొనుగోలుకు సంబంధించిన కిసాన్ కాపస్ యాప్‌పై రైతులు ఎదుర్కొంటున్న సందేహాలు, కౌలు రైతుల సమస్యలపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అలా చేస్తే ప్రభుత్వం అందించే సౌకర్యాలు సకాలంలో పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీతో పాటు మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.



ప్రజలందరు అపోహలు వీడాలి...

## నేత్ర, అవయవ దానానికి ముందుకు రావాలి

### జనహిత అన్నపూర్ణ 374వ సారి అన్న దాన కార్యక్రమం

### నేత్రదాత జంగపల్లి రాజారాం గారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

**బెల్లంపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్న దాన కార్యక్రమం 374వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ప్రజలందరు అపోహలు వీడి నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని నేత్ర దాత కీ.శే. జంగపల్లి రాజారాం స్ఫూర్తితో బెల్లంపల్లి ప్రాంతంలో మరింత మంది నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని ప్రజలని కోరారు. జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 374 వ సారి దాత నేత్రదాత జంగపల్లి రాజారాం జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి ఒక పూట భోజనం అందించడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి మరియు కుటుంబ సభ్యులు జనహిత సేవా సమితి సహాయ కార్యదర్శి గొడిసెల శేఖర్, కార్యవర్గ సభ్యులు చిరంజి సత్యనారాయణ భీమిని కనకయ్య, నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత పౌరులుగా గర్వించాలి


### - బెల్లంపల్లి ఏరియా జిఎం.ఎం విజయ భాస్కర్ రెడ్డి



**బెల్లంపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

ప్రపంచంలోనే అత్యున్నత విలువలు గల ప్రజాజీవన విధానం, శాంతియుత ప్రజాస్వామ్యం ఉన్న దేశంగా భారత్ నిలవడంలో మన రాజ్యాంగం కీలక పాత్ర పోషించింది" అని బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం. విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం గోలేటిలోని జీఎం కార్యాలయం పరిసరాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్న విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. గొప్ప రాజ్యాంగం కలిగిన దేశ పౌరులమనే గర్వభావం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. పౌరులు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడంతో పాటు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. నాయకుడు అబ్దుల్ బాబా, అధికారుల సంఘ ప్రతినిధి ఉజ్వల్ కుమార్ బెహరా, ఏరియా ఇంజినీర్ కృష్ణమూర్తి, ఎస్ఓటు జి. ఏం కె.రాజమల్లు, పర్సనల్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ ఎం. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ప్రశాంత్, జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన ఆత్మ చైర్మన్, డైరెక్టర్‌లు



**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో ఆత్మ కమిటీ మెంబర్‌లు ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆత్మ చైర్మన్ డైరెక్టర్లకు, కమిటీ మెంబెర్సకు ఎమ్మెల్సీ దండే విఠల్ శాలువాతో సన్మానం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు ప్రతి రైతుకు న్యాయం చేకూరేలా ప్రజా ప్రభుత్వానికి పేరు వచ్చేలా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్,డైరెక్టర్లు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి అడిషనల్ కమిషనర్ మంద మకరందు, పంచాయితీ రాజ్ కమిషనర్ సృజన, అదనపు డిజిపి లు మహేష్ భగవత్, డిఎస్ చౌహాన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఎస్పిలు, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పిలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తీసుకోవలసిన చర్యలు, ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను 3 విడతలుగా చేపట్టడం జరుగుతుందని, మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ఈనెల 27 నుండి ఫారం 1 నోటీసు జారీ చేసి ఉదయం పదిన్నర గంటలకు నామ పత్రాలను స్వీకరించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు పరచాలని, ఎంసిఎంసి కమిటీ మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఏఎస్పి చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2874 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలకు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో లింగాపూర్, సిర్పూర్ యు, జైనూర్, కెరమెరి, వాంకిడి మండలాలలోని 114 సర్పంచ్, వార్డుల స్థానాలకు ఈ నెల 27న ఫారం 1 నోటీసు ప్రకటించి 27 కేంద్రాలలో నామినేషన్లు స్వీకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్టేజ్ 1, 2 రిటర్నింగ్ అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసామని తెలిపారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మీడియా సెల్, ఎంసిఎంసి కమిటీ, గ్రీవెన్స్ సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందని, 3 విడతల ఎన్నికలకు సరిపడా సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సింగిల్ నామినేషన్లు వచ్చే స్థానాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







రేడియమ్ స్టికర్లను అంటిస్తున్న పోలీసులు

## రోడ్డు భద్రతను మెరుగుపరిచే దిశగా..


### - కాగజ్‌నగర్ రూరల్ పోలీసుల రోడ్డు భద్రత చర్యలు

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కల్వర్ట్ వద్ద ప్రమాదాలకు దారితీసే ప్రాంతాలను గుర్తించి, అక్కడ పైపులను ఏర్పాటు చేసి వాటిపై రేడియమ్ స్టికర్లను అమర్చారు. రాత్రి వేళ వాహనదారులకు స్పష్టమైన దర్శనమిచ్చి ప్రమాదాలను తగ్గించేందుకు ఈ ఏర్పాట్లు దోహదం చేస్తాయన్నారు అధికారులు. ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు. రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎస్సై సందీప్ తెలిపారు.

## ఎన్నికల నియామవళిని పాటించాల్సిందే

**ఉట్నూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**



ఎన్నికల నియామావళి ప్రతి ఒక్కరు పాటించాలని గ్రామపంచాయతి ఈఓ శంకర్ అన్నారు. బుధువారం గ్రామపంచాయితి పరిధిలో ఉన్నా పాత ఫ్లెక్సీ ను తొలగించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్టాడుతూ ఎన్నికలు జరిగే వరకు ఎలాంటి ఫ్లెక్సీ లు పెట్టడానికి విలులేదన్నారు. నాయకులు, ప్రజలు ప్రతి ఒక్కరు గ్రామపంచాయతి సిబ్బందిలకు సహకరించలని తెలిపారు. దీంతో ఉట్నూర్‌లో ఎన్నికల పండుగ మొదలైంది.

## రాజ్యాంగం దేశ పాలన వ్యవస్థకు పునాది

**లక్షెట్టిపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగం దేశ పాలన వ్యవస్థకు పునాది వంటిదని దళిత సంఘాల నాయకులు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని లక్షట్టిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను, దాని విలువలను బలోపేతం చేయడానికి సహాయపడుతుందన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు.

## ముదిరాజుల రిలే నిరాహార దీక్షలు

**సారంగాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్టను రక్షించుకోవడం కోసం 'సేవ్ భీమన్న గుట్ట' అనే నినాదంతో ముదిరాజులు బుధవారం రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ భీమన్న గుట్ట 63 ఎకరాల భూమి ముదిరాజుల కులదైవమైన భీమన్న దేవునికి సంబంధించిందని, ఇక్కడ వీరు కొన్ని సంవత్సరాల నుంచి వివిధ రకాల పళ్ళు పండించి అమ్ము కోని వీటిపై జీవనాధారం గడిపేవారని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా గుట్టపైన గల చెట్లను తొలగించారని, చెట్లను రక్షి ంచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా కానీ నాయకుల ప్రోద్బలంతో వాటిని తొలగించారన్నారు. అక్కడ గల భూమి అన్యాక్రాంతం చేస్తున్నారని, భీమన్న గుట్ట ముదిరాజులకే చెందాలని కలెక్టర్, ఆర్డివో, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి, మాజీ డిసిసి చైర్మన్ శ్రీహరిరావులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. వారి ఆదేశాలతో ఆర్డివో భీమన్న గుట్ట స్థలాన్ని పరిశీలించారని, అధికారులు హామీలే ఇచ్చారు కానీ తమకు ఈ భూమిపై హక్కుదారు కల్పించలేదని అన్నారు. దీనితో తప్పనిసరి పరిస్థితులలో గత్యంతరం లేక శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు రిలే నిరాహార దీక్షలు నిరంతరంగ కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో మండల నాయకులు, వెంగ్వాపేట్, నిర్మల్, కడ్తల్ ముదిరాజ్ బంధువులు మద్దతుగా పాల్గొన్నారు.




రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న ముదిరాజులు

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

**ఆదిలాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఆదిలాబాద్‌లోని డా బాబాసాహెబ్ అంబేద్కర్ చౌక్ వద్ద భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజ్య బంతేజిలు ఆర్యా సాంఘిమిత్ర, భరద్వాజ్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన, పుష్పాంజలి అర్పించి బుద్ధ వందన ఆలపించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నఝూడే ప్రజ్ఞకుమార్ పాల్గొని ధమ్మ ధ్వాజరోహణ చేశారు. అనంతరం అశోక బుద్ధ విహార కైలాష్‌నగర్ వరకు సవిధాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అసామాన్య సేవలను గుర్తుచేశారు. రాత్రింబగళ్లు 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహోన్నత మేధావి అంబేద్కర్,"అని వక్తలు అన్నారు. 2 లక్షల పుస్తకాలను పేజీ నంబర్లతో సహా ప్యారాగ్రాఫ్ స్థాయి వరకు జ్ఞాపకం పెట్టుకునే అసాధారణ స్మృతిశక్తి ఆయనది," అని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రక్షి ంచడం ప్రతి పౌరుడి బాధ్యతని, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాలు ఏకతాటిపై నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విట్టల్ భూక్టే, ప్రధాన కార్యదర్శి దయానంద్ పొటఫోడే, కేంద్రియ శిక్షక్ కాంతారావు వాఘమరే, మాజీ అధ్యక్షులు దయానంద్ కంబ్లె, ఉపాధ్యక్షులు ఖుషివార్త లండ్గే, బాబీ కానిందే, లలిత ఖిల్లారే, అమరాపల దగ్డే, సత్యవాన్ చిక్టే, గలషన్ బంసోదే, బాలాజీ మానే, రాందాస్ భలేరావు, మధు భావాల్కర్, నాగోరావ్ జాడే, ఎల్లోళ్ల సంతోష్, కత్రి రాజేశ్వర్, గౌతమ్ సింఘాంకర్ తదితరులు పాల్గొన్నారు.

**మందమరి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మానస హాజరయ్యారు.ప్రభుత్వ వైద్యాధికారి మానస, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పొందుపరచబడ్డాయి. దేశంలోని ప్రతి పౌరులకు రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించేలా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత సూత్రాలను పటిష్టం చేస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ చేసిన కృషిని స్మరించుకునేందుకు ఉపయోగపడుతుంది. పౌరులు తమ పౌర బాధ్యతలను,రాజ్యాంగం అందించిన హక్కులను గుర్తించేందుకు ఒక రిమైండర్‌గా పనిచేస్తుంది.రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947లో ముసాయిదా కమిటీ ఏర్పడింది. ఇందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఏడుగురు సభ్యులతో కూడి ఈ కమిటీ రాజ్యాంగ తుది ప్రతిని రూపొందించింది. రెండు సంవత్సరాల వ్యవధిలో కమిటీ 11 సమావేశాలలో నిశితంగా చర్చలు జరిపింది. వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను, అభ్యంతరాలను సైతం స్వీకరించింది. రాజ్యాంగ రచన పూర్తి కావడానికి మొత్తం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందింది అని ఆ తర్వాత 1950 జనవరి 26 భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలులోకి వచ్చింది. విద్యార్థుల కు తెలిపారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకువీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఉట్నూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ముందుగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎవరు ఎ పదవుల్లో ఉన్న అది కేవలం, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే ఉన్నారని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లాంటి మేధావిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కాంగ్రెస్ పార్టీ లింగంపల్లి చెంద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బిరుదుల లాజర్, ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ బానోత్ జైవంత్‌రావ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ జగజీవన్‌రావ్, మాజీ సర్పంచ్ హరినాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన, పుష్పాంజలి కార్యక్రమం



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

**ఉట్నూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషితోనే రిజర్వేషన్ ఫలాలు వచ్చాయని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ అన్నారు. బుధువారం ఉట్నూర్ ఐబి చౌరస్తాలో భారత రాజ్యాంగ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రితీష్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉట్నూర్ ఐబి చౌక్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రితీష్ రాథోడ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్షే ఈరోజు ఎమ్మెల్యేలు, ఎంపీలు కానీ మిగతా రిజర్వేషన్లు ఏవైనా పొందుతున్నారని అన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం మన గ్రామానికి అభివృద్ధి చేస్తుందో గమనించగలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షులు బింగి వెంకటేష్. ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి రాథోడ్ శేషారావు, లీగల్ సేల్ నాయకులు న్యాయవాది బానోత్ జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీ సిపతి లింగా గౌడ్, బీజేపీ నాయకులు ఉష్కముల దేవిదాస్, సాడిగే రాజేశ్వర్, గంగాధర్, అర్జున్ సింగ్, విజయ్, పందిరి భీమన్న, బాణావత్ సంగీత, కాలేరి గంగాధర్, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

76వ భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివాస్) పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా, కాంటా ఏరియాలో దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు చిలుక రాజనర్సు మాట్లాడుతూ నవంబర్ 26 భారత చరిత్రలో అత్యంత ప్రాధాన్యం గల రోజు. ప్రతీ సంవత్సరం ఈ తేదీన మన రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ అధికారికంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మరియు అత్యంత వివరణాత్మక లిచతపూర్వక రాజ్యాంగమని పేర్కొన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి శాశ్వతమైన మార్గదర్శకత్వం ఇచ్చే పత్రాన్ని రూపొందించారని, అందుకే ఆయనను భారత రాజ్యాంగ నిర్మాతగా గౌరవిస్తారని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అలాగే 1949లో రాజ్యాంగం ఆమోదించబడినప్పటికీ, అది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని, ఈ రోజున మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. మన రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారమే కాకుండా ప్రతి భారత పౌరుడికి బలమైన హామీ పత్రం అని అన్నారు.రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలు దేశానికి శాశ్వత మార్గదర్శకాలు అని, రాజ్యాంగం అందించే ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి స్వేచ్ఛతో జీవించే అవకాశాన్ని కల్పిస్తాయని తెలిపారు.2015 నుండి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని కూడా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చిలుక రాజనర్సు, గోమాస రాజం – ప్రధాన కార్యదర్శి, మాస మురళి – గౌరవ సలహాదారు, గంగారపు రమేశ్ – కార్యదర్శి, కారెంగుల మల్లేష్ – కార్యదర్శి, ఎనగందుల శివాజీ – కార్యదర్శి, అంబాల రాజారాం, సుంకు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

**సారంగాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జామ్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు రాజ్యాంగ దినోత్సవ గురించి చక్కగా వివరించారు. పీఎం శ్రీ కార్యక్రమాలలో భాగంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి సంగీత మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడి 1950 జనవరి 26 పూర్తిగా అమలులోనికి వచ్చిందని అన్నారు. 2015 నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీర్మానించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు కోకో, కబడ్డీ, వాలీబాల్, షాట్‌పుట్, లాంగ్‌జంప్, రన్నింగ్ అటల పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

**నార్నూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

మన దేశానికి దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజనంద్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుల మతాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ హక్కులు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్మన్కార్ హేమలత బ్రిజులాల్, మాజీ ఎంపిటిసి దుర్గె రుక్మాబాయి కాంతారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, పిఎసిఎస్ ఇంచార్జి చైర్మన్ సురేష్ ఆడే, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ చాలుర్కార్, చంద్రశేఖర్ లోఖండే, మాజీ ఎంపిటిసి శివాజీ పటేల్, దుర్గె కేశవరావు, అర్క గోవింద్, లలితాబాయి, మీనాబాయి, దయానంద్ జాడే, పద్మాబాయి, దేవరావు, నసీర్, పవర్ మోహన్, సునీల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.









అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రితేష్ రాథోడ్




బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ బి సంగీత



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**బోథ్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

మండలంలోని స్థానిక వేదం పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించే పోస్టర్లను తయారు చేసి వాటి గురించి వివరించారు. రాజ్యాంగం యొక్క ప్రవేశికను విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని, మన ప్రాథమిక హక్కులు విధులను గౌరవించాలని ఈ హక్కులు మనకు సాధికారతను ఇవ్వడమే కాకుండా పౌరుల పట్ల మన బాధ్యతలను కూడా గుర్తు చేస్తాయని, సామాజిక న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటి విలువలను పెంచుకోవడానికి మన రాజ్యాంగం పునాది వేసిందని విద్యార్థులకు తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. రాజ్యాంగం యొక్క ఆవశ్యకత దాని వల్ల కలుగుతున్న ప్రయోజనాలను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**జైపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఈ.డి చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అధికారులు, ఉద్యోగులు భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగ సింగరేణి పవర్ ప్లాంట్ ఈ.డి చిరంజీవి మాట్లాడుతూ మనం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా 2015 సంవత్సరం నుండి జరుపుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగ ముసాయిదా కమిటీ మన దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలోని విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన దేశం అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని,అయినా ఇప్పటికీ ఆర్థిక అసమానతలు మనం చూస్తున్నామన్నారు. ఆర్థిక అసమానతలను నిర్మూలించుకోవాలంటే ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం ద్వారా మనకు లభించే హక్కులను, విధులను ఇతర చట్టాలను మన దైనందిన జీవితంలో పాటిస్తే,మనల్ని ఎవరు మోసం చేయలేరని తద్వారా మనకు అందాల్సిన సామజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం వంటివి సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఅండ్ఎం జనరల్ మేనేజర్ మదన్ మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ పంతులా, ఆపరేషన్స్ డీజీఎం సంతోష్ కుమార్, పర్సనల్ డిజీఎం కిరణ్ బాబు, సివిల్ డీజీఎం ఆజాజుల్లా ఖాన్, డివైపిఎం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.




రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్టీపిపి అధికారులు

# నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలు కొనసాగించాలి

**సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు – వినతి పత్రాలు అందజేత**

**నస్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం రోజున శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎస్కె బాజీ సైదా, జెట్టి శంకర్ రావు, బాలాజీ, కేతిరెడ్డి సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ భారతదేశంలో అనేక పోరాటాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన 4 లేబర్ కోడ్‌ల అమలు వల్ల ప్రస్తుతం అమలులో ఉన్న పరిశ్రమల వివాదాల చట్టం, ఫ్యాక్టరీ చట్టం, వేతన చట్టం, గ్రాట్యుటీ చట్టం, మైన్స్ చట్టం వంటి చట్టాల ద్వారా కార్మికులకు ఉన్న ప్రధానమైన హక్కులు కోల్పోతారని, యూనియన్ గుర్తింపు, సామూహిక చర్చలపై పరిమితులు పెరుగుతాయని, 8 గంటల పని విధానం బదులు 12 గంటల పని విధానం అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా లేబర్ కోడ్లను అమలు చేస్తున్నారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను రద్దుచేసి 29 చట్టాలను అమల్లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, సలేంద్ర సత్యనారాయణ, కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, దాగం మల్లేష్, బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, అఫ్రోజ్ ఖాన్, గరిగే స్వామి, కలవేన శ్యామ్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, శ్రీనివాస్, బానేష్, వెంకటేష్, రమేష్, చంద్రశేఖర్, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, అన్వేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పొగాకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు, జేఏసీ నాయకులు



శ్రీరాంపూర్ జీఎంకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం



కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## శివమల్లన్న స్వామి దేవాలయంలో ఘనంగా షష్టిబోనాలు

### - మొక్కలు చెల్లించుకున్న భక్తులు

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామంలో కొలువైన శివ మల్లన్న స్వామి ఆలయంలో మార్గశిర మాసం షష్టిబోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆయా ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా తరలి వచ్చి ఆలయ ప్రాంగణంలో కొత్తబియ్యంతో బెల్లంపాయసాన్ని తయారు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. మొదటి బుధవారం కావడంతో వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యము,తాత్కాలిక వసతి,దర్శనార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం చేసినట్లు తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ కంట్రోల్ భద్రత చర్యలను, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈస్గాం ఎస్సై కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భక్తులకు అదనపు త్రాగునీటి సౌకర్యం కోసం ఇస్గాం గ్రామపంచాయతీ, కాగజ్‌నగర్ పట్టణ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. శివ మల్లన్న సేవాసమితి ఈస్గాం గ్రామం సేవకులు, శ్రీ అరుణోదయ విద్యాలయం విద్యార్థులు భక్తులకు దర్శన సౌకర్యార్థము ఎలాంటి ఇబ్బందులుగాకుండా క్యూలైన్ల క్రమబద్ధీకరణ,త్రాగునీటి సరఫరా సేవలను అంచినట్లు ఆలయ ఈఓ తెలిపారు.







అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

## షీటీం ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన

**కాగజ్‌నగర్,నవంబర్ 26, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ టీమ్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు,సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ షీ టీం బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర వసతి గృహంలో మత్తు పదార్థాలు,సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వేధింపులు,ఆన్‌లైన్ మోసాలు,సైబర్ నేరాలు,మత్తుపదార్థాల వినియోగం, ఎన్‌డిపిఎస్ చట్టంలోని నిబంధనలు మరియు వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే షీటీం బృందం నెంబర్ 8712670565 కు సమాచారం అందించాలని సూచించారు. ఇతర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఫోన్‌ల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి అని, సామాజిక మాధ్యమాల్లో తెలియని వ్యక్తుల స్నేహ అభ్యర్థనలు అంగీకరించకూడదని, వ్యక్తిగత వివరాలు లేదా చిత్రాలను పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పెద్దలకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ ష్ఈ బృందం ఏ.ఎస్.ఐ సునీత, కానిస్టేబుళ్లు రమ, సునీత, శ్రీనివాస్, మైనారిటీల వసతి గృహం ప్రధానోపాధ్యాయురాలు కె. ప్రతిభ, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆలయ దొంగతనం కేసును వేగంగా ఛేధించిన మందమర్రి పోలీసులు

- రామన్ కాలనీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ చోరీ కేసులో నిందితుడు అరెస్ట్
- తక్కువ సమయంలోనే కేసు ఛేదించిన ఎస్సై రాజశేఖర్ బృందం

**మందమర్రి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని రామన్ కాలనీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో నవంబర్ 23, 2025 (ఆదివారం) రాత్రి జరిగిన దొంగతనం కేసును మందమర్రి పోలీసులు తక్కువ సమయంలోనే ఛేదించారు. ఈ దొంగతనానికి పాల్పడిన నిందితుడు కంది రవి (వయసు 56) ను మందమర్రి టోల్ గేట్ వద్ద అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు, నవంబర్ 24, 2025న ఈ చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ ప్రాంగణంలోని రెండు హుండీలను పగలగొట్టి అందులో ఉన్న సుమారు దాదాపు 2000 నుండి 3000 వరకు రూపాయలను దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ మేరకు మందమర్రి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసిన వెంటనే, మందమర్రి సీఐ పర్యవేక్షణలో మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్ల రాకేష్ మరియు మహేష్‌లతో కూడిన బృందం దర్యాప్తును వేగవంతం చేసింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడి కదలికలను గుర్తించారు. ఈ రోజు (నవంబర్ 26, 2025) మందమర్రి టోల్‌గేట్ వద్ద నిందితుడు కంది రవిని పోలీసులు గుర్తించి



అదుపులోకి తీసుకున్నారు. రెబ్బెన మండలం, గోలేటి టౌన్షిప్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి అయిన కంది రవి, గత కొద్ది రోజులుగా ఉద్యోగానికి పోకుండా, తాడుకు బానిస అయి , తాగుడు అలవాటు మరియు జల్సాల కోసం డబ్బు లేకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడినట్లు విచారణలో అంగీకరించాడు. ఆలయం నుండి దొంగిలించిన మొత్తం సొమ్ము .. 2,950 రూపాయలు కాగా, అందులో నుండి .. 500 రూపాయల తాగుడు కోసం ఖర్చు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి మిగిలిన 2,450 రూపాయల సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించడంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన మందమర్రి ఎస్సై రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్ల రాకేష్, మరియు మహేష్ లను మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు. ప్రజలు తమ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అదేవిధంగా ప్రజలు తమ తమ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలు జరగడానికి అవకాశం తగ్గుతుందని సీఐ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## గల్ఫ్ బోర్డు, ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పన అధ్యయనం కొరకు అడ్వైజరీ కమిటీ జిల్లా పర్యటన

**లక్షెట్టిపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

తెలంగాణ గల్ఫ్ సంక్షేమ బోర్డు ఎన్ ఆర్ ఐ పాలసీ రూపకల్పనలో భాగంగా, గల్ఫ్ వలసలు, కార్మికుల సమస్యలు, పరిష్కారాలపై సమగ్ర అధ్యయనం చేయుటకు డిసెంబర్ 3, 4 తేదీల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలాల్లో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బి.ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి పర్యటించనున్నారని టిజిడబ్ల్యుడబ్ల్యుసి సంస్థ తెలిపింది. ఈ పర్యటనలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికులు, తిరిగి వచ్చిన ఉద్యోగులు, గల్ఫ్ ప్రభావిత కుటుంబాలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి అనుభవాలు, సమస్యలు, అవసరమైన సమాచారాన్ని సేకరించనున్నట్లు వారు ప్రకటించారు. అలాగే జిల్లా కలెక్టర్, ఎస్పీ, కార్మిక, ఉపాధి, మహిళాశిశు సంక్షేమ అధికారులు, విద్యావేత్తలు, రిక్రూటింగ్ ఏజెన్సీలు, సామాజిక సంస్థలతో చర్చలు జరపనున్నారనీ అడ్వైజర్ కమిటీ పేర్కొంది. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వారు డిసెంబర్ 3, 4 తేదీల పర్యటనకు ఆహ్వానం తెలుపుతు జిల్లాలోని ఉన్న గల్ఫ్ కార్మికుల పరిస్థితులు, సమస్యలు, మా వద్ద ఉన్న సమాచారాన్ని పూర్తిగా అందిస్తూ, పాలసీ రూపకల్పనకు కావాల్సిన సహకారం అందిస్తామని అధ్యయనం పూర్తయిన తర్వాత తొందరగా గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని కోరింది. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ పర్యటన విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కోరుకుంటుందని సంస్థ సభ్యులు తెలిపారు.

## టెంట్లు, పాత్రల నిర్వహణ వేలం పాట

**సారంగాపూర్, నవంబర్ 22, ప్రభాతవార్త:**

సుప్రసిద్ధ అడెల్లి పోచమ్మ దేవాలయ పరిసర ప్రదేశాలలో టెంట్లు, వంట పాత్రలు వేసుకోవడం కోసం, అద్దెకివ్వడం కోసం బుధవారం ఆలయ సమీపంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాట పరిశీలకుడిగా నిర్మల్ డివిజనల్ అధికారి ఆర్ రవి కిషన్ ఆలయ ఛైర్మన్, ధర్మకర్తలు, గ్రామస్తులు, వేలంపాటలో పాల్గొన్నారు. రూ.1,75,000లతో ఎస్. శ్రావణ్ కుమార్ వేలం పాడి దక్కించుకున్నాడు. ఇతను నవంబర్ 30, 2026 వరకు నిర్వహించుకోవచ్చని ఆలయ కార్యనిర్వాధికా రఘూమయ్య తెలిపారు.

## ఎన్నికల ఏర్పాట్ల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం

**నిర్మల్ పట్టణం, నవంబర్ 26, ప్రభాతవార్త**




పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్ల పురోగతిని ఆమె సమీక్షించారు. నిర్మల్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ..జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని అంగసౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు. రేపటి నుండి మొదటి విడత నామినేషన్లు ప్రారంభం కానుండగా, ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా జరిగేలా కఠినమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఎట్టి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకుని భద్రతా బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి రాజీ ఉండబోదని, ఉల్లంఘనలకు వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పోలింగ్ కోసం అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనరీతో సహా అన్ని పోలింగ్ సామాగ్రిని ఇప్పటికే సంబంధిత మండలాలకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఎఎస్పీలు అవినాష్ కుమార్, రాజీవ్ మీనా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

**నార్నూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**



కళాశాల విద్యార్థుల విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలని జిల్లా మధ్యమిక విద్య అధికారి జాదవ్ గణేష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేలా పోషకులకు అవగాహన కల్పించాలన్నారు. వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధ్యాపకులకు సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. రాజ్యాంగంపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని అన్నారు. ఆయనతో పాటు వెంకట కేశవులు, ఆధ్యాపకులు బాలాజీ కాంబ్లె, అధ్యాపక సిబ్బంది ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

## నేను కూడా అయ్యప్ప భక్తుడినే..

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

తాను అయ్యప్పస్వామి భక్తుడినేనని చదువుకునే రోజుల్లోనే అయ్యప్ప స్వామి మాల వేసుకున్నానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. అనంతరం సుంకిడి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను కాంగ్రెస్ నమ్మక ద్రోహం చేసిందని, 42 రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపి కొన్ని మండలాల్లో ఒక్క సీటు కూడా బిసి క్యాటగిరీ వారికి కల్పించలేదని మండిపడ్డారు. గతంలో ఉన్న 22 పాత రిజర్వేషన్లు కూడా తీసేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ప్రేమ లేదని కేవలం రాజకీయ పబ్బం గడపడానికే బిసిలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మబలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు ఘాటుగా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘాటుగా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. బుధవారం ఇచ్చోడ, సిరికొండ మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బీసీలతో నమ్మకద్రోహం చేసిందని విమర్శిస్తూ, ఓట్ల కోసమే చీరల పంపిణీ చేసే పార్టీగా ప్రజలు కాంగ్రెస్‌ను గుర్తించారని పేర్కొన్నారు. బీసీలను మోసగించిన కాంగ్రెస్‌ను ప్రజాస్వామ్య పాఠం నేర్పాల్సిన అవసరం ఉందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక కార్యకర్తల ఏకాభిప్రాయంతో జరుగుతుందని, మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునే దిశగా కట్టుదిట్టమైన వ్యూహం రూపొందిస్తున్నామని చెప్పారు. సర్పంచ్‌లు గెలవాలని అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకున్నట్లు వెల్లడించారు. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం అని, గ్రామీణ స్థాయిలో ప్రజలు ఇప్పటికే తమ అభిప్రాయం స్పష్టంగా తెలియజేస్తున్నారని వ్యాఖ్యానించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

తాంసి మండలంలోని ఉండం గ్రామానికి చెందిన బోన్ల మధుకర్ కుమార్తె మాటూరి రాజేశ్వర్ కుమారుడి వివాహం ఆయుశ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

